RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA

# మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA

మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

విలేకరులు కావలెను

తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం

వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న మన సాక్షి గొంతుక (RNI:TGTEL/25/A0237) తెలుగు దినపత్రిక మరియు మన సాక్షి గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా అర్హ ఇన్చార్జులు, మండలాల వారీగా విలేకరులు కావలెను.

Cell: 9948686969 ,96763 33440

తెలంగాణ/ఆంధ్రప్రదేశ్ సంచిక01 సంపుటి212 పేజీలు 04 ఆదివారం18జనవరి2026



## బీఆర్ఎస్ పార్టీ ముక్కలవడం ఖాయం

మన సాక్షి గొంతుక డెస్క్ రాష్ట్రవ్యాప్తంగా సుమారు ఐదు వేల సర్పంచ్ స్థానాల్లో తమ అభ్యర్థులు పోటీ చేశారని, గత ఎన్నికలతో పోలిస్తే ఈసారి బీజేపీ విజయం గణనీయంగా పెరిగిందని రాంచందర్ రావు తెలిపారు. దీనితో గ్రామీణ ప్రాంతాల్లో బీజేపీ బలపడుతోందని ఆయన భావించారు.బీఆర్ఎస్ పార్టీ ప్రజల నమ్మకాన్ని కోల్పోయిందని, ఆ పార్టీ త్వరలో ముక్కలవడం ఖాయమని వ్యాఖ్యానించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఆయన తీవ్రంగా విమర్శించారు. ప్రభుత్వం కమీషన్ల రాజకీయాలకు పరిమితమైపోయిందని ఆరోపించారు.

## మగాళ్లకు ఉచిత బస్సు ప్రయాణం...



మన సాక్షి గొంతుక డెస్క్ తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో అన్నాడీఎంకే పార్టీ సంచలన హామీలు ప్రకటించింది. పార్టీ అధినేత ఎడప్పాడి కె. పళనిస్వామి ప్రకటించిన ఈ 5 ప్రధాన హామీలు ఇప్పుడు చర్చనీయాంశంగా మారాయి. పార్టీ వ్యవస్థాపకుడు ఎంజి రామచంద్రన్ 109వ జయంతి సందర్భంగా ఆయనకు నివాళులర్పించిన తర్వాత ఎఐఎడిఎంకె పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో పళనిస్వామి మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా ఎన్నికల మేనిఫెస్టో కమిటీ సమావేశాలు పూర్తయిన తర్వాత, మరిన్ని ఎన్నికల వాగ్దానాలు చేస్తామని అన్నారు.మగలిర్ కులవిలక్కు' పథకం ద్వారా రేషన్ కార్డు ఉన్న ప్రతి కుటుంబంలోని మహిళా యజమానికి నెలకు రూ. 2వేలు నేరుగా వారి బ్యాంకు అకౌంట్లో వేస్తామని ప్రకటించారు.ప్రస్తుతం మహిళలకు ఉన్నట్లే, ఇకపై మగవారికి కూడా సిటీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణించే అవకాశం కల్పిస్తామని హామీ ఇచ్చారు.

## గ్రీన్ హైడ్రోజన్ గ్రీన్ అమోనియా ప్రాజెక్టు

మన సాక్షి గొంతుక డెస్క్ కాకినాడలో ఏఎం గ్రీన్ హైడ్రోజన్ గ్రీన్ అమోనియా ప్లాంటుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శనివారం శంకుస్థాపన చేశారు. ప్రపంచంలోనే అతిపెద్ద గ్రీన్ హైడ్రోజన్ గ్రీన్ అమోనియా ప్రాజెక్టు మన రాష్ట్రంలో ఏర్పాటు కావడం సంతోషకరం అన్నారు.ఏఎం గ్రీన్ హైడ్రోజన్ గ్రీన్ అమోనియా ప్రాజెక్టును ప్రారంభించిన ప్రమోటర్లకు అభినందనలు తెలిపారు. గత ఏడాది గ్రీన్ అమోనియా ప్రాజెక్టుకు అనుమతి ఇచ్చామని చెప్పారు. 2027 జూన్ నాటికి 1.5 మిలియన్ టన్నుల గ్రీన్ అమోనియా ఉత్పత్తి ప్రారంభమవుతుందని వెల్లడించారు. కాకినాడ నుంచి గ్రీన్ అమోనియా జర్మనీకి సరఫరా జరుగుతుందని తెలిపారు.పర్యావరణ సమతుల్యత సాధించడమే ప్రస్తుత లక్ష్యమని చెప్పారు. అందుకు అనుగుణంగా ప్రణాళికలు జరుగుతున్నాయని వివరించారు






## సికింద్రాబాద్ అస్తిత్వాన్ని కాపాడాలని పోరాటం

మన సాక్షి గొంతుక డెస్క్ సికింద్రాబాద్ అస్తిత్వాన్ని తొలగించే విధంగా చేస్తున్నారని మాజీ మంత్రి కేటీఆర్ అన్నారుహైదరాబాద్ -సికింద్రాబాద్ అనేది తెలంగాణ ప్రజల గొప్ప అస్తిత్వం చిహ్నాలు.. కానీ రేవంత్ రెడ్డి తీసుకున్న తుగ్లకు నిర్ణయం వలన సికింద్రాబాద్‌కి చారిత్రక గుర్తింపు పూర్తిగా పోయేటట్లు ఉన్నదని అభిప్రాయపడ్డారు. సికింద్రాబాద్లోని అన్ని వర్గాల ప్రజలు ఒక్కటై ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా పోరాటం చేస్తున్నారని తెలిపారు. ప్రజలంతా సంఘటితమై.. మా పార్టీని ఆహ్వానించారని, అక్కడ ఉన్న ప్రజాప్రతినిధులు మొత్తం తమ పార్టీకి చెందిన వారని అన్నారు. సికింద్రాబాద్‌లో పుట్టిన బిడ్డలుగా సికింద్రాబాద్ అస్తిత్వాన్ని కాపాడాలని పోరాటం చేస్తున్నారు

## కేసీఆర్‌కు సీఎం రేవంత్ సవాల్



మన సాక్షి గొంతుక డెస్క్ మీరు మంజూరు చేసిన ప్రాజెక్టు జిల్లాలో ఒక్కటైనా ఉందా? అంటూ కేసీఆర్‌కు సీఎం రేవంత్ సవాల్ విసిరారు.సంగబండ పగలగొట్టేందుకు రూ.10 కోట్లు కూడా ఇవ్వలేదు. గత పాలకులు పదేళ్లు పాలమూరుకు అన్యాయం చేశారు. అసెంబ్లీకి వచ్చి చర్చించమంటే ముఖం చాటేశారు. త్వరలోనే తెలంగాణకు ఐఐఎం కోసం ఎంపీ డీకే అరుణతో కలిసి ప్రధాని మోదీని కలుస్తాం.. ఐఐఎంను కూడా పాలమూరులోనే పెడతాం.. "మా ఎంపీ డీకే అరుణను ఓడించాలని నేను 14 మీటింగులు పెట్టిన.. కానీ ఎన్నికల తర్వాత రాజకీయాలు లేవు.. పాలమూరు అభివృద్ధికి కలిసి పోతాం. విమర్శలు వస్తుంటాయిదేశ ప్రధానిగా మోదీని అభివృద్ధి కోసం కలుస్తాం.. ఎన్నికలప్పుడు బరాబర్ కొట్లాడతాం. వరుస ఎన్నికల్లో గెలుస్తూ వస్తున్నాం. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో అన్ని ప్రాంతాల్లో కాంగ్రెస్ వారిని గెలిపించండి. అందరం కలిసి పాలమూరు జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాల్సిన బాధ్యత మేం తీసుకుంటాం" అని రేవంత్‌రెడ్డి అన్నారు.

## మేడారం మహాజాతర ట్రస్ట్ బోర్డు ఏర్పాటు..



మన సాక్షి గొంతుక డెస్క్ మేడారం ట్రస్టు బోర్డు చైర్ పర్సన్ గా తాడ్వాయి మండలానికి చెందిన ఇర్ప సుకన్య సునీల్ దొర ప్రమాణ స్వీకారం చేశారు. చైర్ పర్సన్ తో పాటు 15 మంది డైరెక్టర్లతో ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి సీతక్క ప్రమాణ స్వీకారం చేయించారు.జాతర పూర్తయ్యేంత వరకే ట్రస్ట్ బోర్డు ఉనికిలో ఉంటుంది. ఈ నెల 28 నుంచి 31వ తేదీ మధ్య జరిగే జాతర ఏర్పాట్ల పర్యవేక్షణ కోసం ప్రభుత్వం మేడారం సమ్మక్క-సారలమ్మ మహాజాతర ట్రస్ట్ బోర్డు ఏర్పాటు చేసింది.

# బూర్గంపాడు ప్రభుత్వ ఆసుపత్రిలో చరిత్రాత్మక ఘట్టం



(మన సాక్షి గొంతుక)జనవరి 17,పినపాక ప్రతినిధి-గద్దల నాగేశ్వరరావు...బూర్గంపాడు మండలంలో గల సామాజిక ఆరోగ్య (జనజ) కేంద్రంలోని చరిత్రలో శనివారం ఒక సువర్ణ అధ్యాయం లిఖించబడింది...ఈ ఆసుపత్రిలోమొట్టమొదటిసారిగా ప్రసవ శస్త్రచికిత్స విజయవంతంగా నిర్వహించబడింది.సారపాకకు చెందిన భానోత్ మమత అనే మహిళకు ప్రసూతి వైద్యురాలు డా. అనూష లక్ష్మి నేతృత్వంలోని వైద్య బృందంఅత్యంత నైపుణ్యంతో ఆపరేషన్‌ను విజయవంతంగా పూర్తి చేసింది.మమత పండంటి మగబిడ్డకు జన్మనివ్వగా,ప్రస్తుతం తల్లి, బిడ్డ ఇద్దరూ పూర్తిగా ఆరోగ్యంగా ఉన్నారని వైద్యులు తెలిపారు.ఎమ్మెల్యే -- కలెక్టర్ చొరవతోనే సాధ్యం 2022 సంవత్సరంలో 30 పడకల ఆసుపత్రిగా అప్‌గ్రేడ్ అయినప్పటికీ,సరైన మౌలిక వసతులు, వైద్య పరికరాల లేమితో శస్త్రచికిత్సలు నిలిచిపోయాయి.ఈ సమస్యను గుర్తించిన పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లగా,కలెక్టర్ తక్షణ స్పందనతో అవసరమైన వైద్య పరికరాలు సమకూర్చారు. దీంతో నేడు ఈ చారిత్రాత్మక శస్త్రచికిత్స సాధ్యమైంది. పేద ప్రజలకు పెద్ద ఊరట..లభించింది..ఇకపై అత్యవసర ప్రసవాల కోసంభద్రాచలం లేదా కొత్తగూడెం వెళ్లాల్సిన అవసరం లేకపోవడం బూర్గంపాడు మండల పేద ప్రజలకు గొప్ప ఊరటగా మారింది.ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు కు వైద్య బృందానికి ప్రజలు కృతజ్ఞతలు తెలియజేస్తూ హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# నేడు ఎన్టీఆర్ 30 వ వర్ధంతి ని జయప్రదం చేయండి...



(మన సాక్షి గొంతుక) జనవరి 17,పినపాక ప్రతినిధి, గద్దల నాగేశ్వరరావు టీడీపీ మండల అధ్యక్షులు, ఉప సర్పంచ్ తుళ్లూరి ప్రకాష్.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్య మంత్రి, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారకరామారావు 30 వ వర్ధంతి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలనీ తెలుగుదేశం పార్టీ అశ్వాపురం మండల అధ్యక్షులు, ఉప సర్పంచ్ తుళ్లూరి ప్రకాష్ పిలుపునిచ్చారు... శనివారం మండల కేంద్రంలో వారు మాట్లాడుతూ...సమాజమే దేవాలయం-ప్రజలే దేవుళ్ళ అన్నటువంటి మహానుభావుడు వర్ధంతి ని పురస్కరించుకొని ఆదివారం మండల కేంద్రంలో గల ఎన్టీఆర్ విగ్రహం వద్ద ఘనంగా నివాళులు అర్పించి, అన్నదాన కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు..స్వర్గీయ నందమూరి తారకరామారావు ను కలియుగపురుషుడు, యావత్ ప్రపంచం అన్నగారు అని పిలిపించుకునే ఏకైక మహోన్నతుడు, బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి మన నందమూరి తారక రామ రావు 30 వ వర్ధంతిని ప్రతి సంవత్సరం అశ్వాపురం మండలం పరిధిలో తెలుగుదేశం పార్టీ మరియు ఎచీఖజ తెలుగు యువత మరియు ఎచీఖీ అనుబంధ సంఘాలు ఆయనకు గౌరవ శ్రద్ధాంజలి తెలియచేయుటకు ఎన్టీఆర్ అభిమానులు, నారా వారి, అభిమానులు, తెలుగుదేశం పార్టీ, అభిమానులు, నాయుకులు, పెద్ద ఎత్తున తరలి వచ్చి ఈ కార్యక్రమం విజయవంతం చేయాలనీ కోరారు.

# మహేశ్వరం మోడల్ స్కూల్ అడ్మిషన్లకు దరఖాస్తుల ఆహ్వానం



( మన సాక్షిగొంతుక ప్రతినిధి మహేశ్వరం జనవరి 17:)తెలంగాణ మోడల్ స్కూల్ మహేశ్వరంలో 6వ తరగతిలో 100 సీట్లు, 7,8,9,10 తరగతుల్లో ఖాళీ సీట్ల భర్తీకి ఆసక్తి గల విద్యార్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానించబడుతున్నాయి. మా ప్రత్యేకతలు:ఇంగ్లీషు మీడియంలో నాణ్యమైన విద్యాబోధనఅర్హత, అనుభవం గల ఉపాధ్యాయ బృందం ఉచిత పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్, యూనిఫారంపదో తరగతి విద్యార్థులకు ఉచితంగా ప్రత్యేక స్టడీ మెటీరియల్ (అభ్యాస దీపికలు)ఫిజిక్స్, కెమిస్ట్రీ, మ్యాథ్స్, బయాలజీ, మ్యాథ్స్ సబ్జెక్టులకు ప్రత్యేక ల్యాబ్ లు.విశాలమైన తరగతి గదులు, ఆటల మైదానం వందలాది పుస్తకాలతో విశాలమైన గ్రంథాలయండిజిటల్ క్లాస్ రూంలు, కంప్యూటర్ ల్యాబ్అర్హత గల ఎస్సీ, ఎస్టీ, బీసి విద్యార్థులకు స్కాలర్షిప్ లువిద్యార్థులకు చదువుతోపాటు ఆటల్లో శిక్షణ, జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయి ఆటల పోటీల్లో ప్రాతినిధ్యంసాంస్కృతిక కార్యక్రమాలు మండల, జిల్లా, రాష్ట్రస్థాయిలో జరిగే వివిధ రకాల పోటీల్లో విద్యార్థుల విజయాలు విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధి (అల్ రౌండ్ డెవలప్మెంట్) కోసం ఎల్లవేళలా కృషిముఖ్యమైన తేదీలు: ఆన్ లైన్ దరఖాస్తులు ప్రారంభం: 28.01.2026దరఖాస్తులకు చివరి తేది: 28.02.2026పరీక్ష తేది: 19.04.2026 ఆదివారంపరీక్ష జరుగు స్థలం: తెలంగాణ మోడల్ స్కూల్, మహేశ్వరం పరీక్షల సమయం: 6వ తరగతి -- ఉదయం 10 గంటల నుండి 12 గంటల వరకు 7 -- 10 తరగతులు: మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకుదరఖాస్తు ఫీజు: ఓసి విద్యార్థులకు రూ. 200 బిసి/ ఎస్.సి/ఎస్టీ / వికలాంగులు / ఇడబ్ల్యుఎస్ విద్యార్థులకు రూ. 125వెబ్ సైట్ ఫ్త్రజూం:7/స్త్రఎర్.వశ్రీఖఅస్త్రుఖు.స్త్రశీజ.ఱఅ ద్వారా ఆన్ లైన్ దరఖాస్తు చేయాలి. పై సమాచారాన్ని మీ పత్రికలో ప్రచురించాల్సిందిగా కోరుతున్నాం. గోపి,ప్రిన్సిపాల్తెలంగాణ మోడల్ స్కూల్మహేశ్వరం

### కల్వకోల్ కేకే బస్తి లో సిసి రోడ్లు ప్రారంభించిన

# సర్పంచ్ బక్కని లక్ష్మమ్మ



( మన సాక్షిగొంతుక ప్రతినిధి మహేశ్వరం జనవరి 17:)రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలంలోని కల్వకోల్ గ్రామసంబంధిత అమ్మేటే గ్రామం కె. కె బస్తీ లో సర్పంచ్ బక్కని లక్ష్మమ్మ రవి మరియు మాజీ సర్పంచ్ థామస్ రెడ్డి ఆధ్వర్యంలో సీ. సీ రోడ్డు ప్రారంభించడం జరిగింది. ఈ యొక్క సీ. సీ రోడ్డు వేయడానికి స్థానిక ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డిసహకారంతో గ్రామాభివృద్ధికి తోడ్పాటు అందిస్తున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ పులిమామిడి జనార్ధన్ గౌడ్, వార్డు సభ్యులు తిరుమలి యాదయ్య, ఎర్ర భాను ప్రసాద్, బొజ్జం మల్లేష్ యాదవ్, బొజ్జం శ్రీనివాస్,గుడెపు కుమార్, బొజ్జం శివకుమార్ , కొండని శేఖర్ మరియు గ్రామ పెద్దలు ఆరడి వెంకటేష్ యాదవ్,గాదె శౌరెడ్డి,పల్లెర్ల ఆరోగ్య రెడ్డి,గాదె లూర్దు రెడ్డి,పల్లెర్ల రాజప రెడ్డి,తుమ్మ ప్రశాంత్ రెడ్డి,తుమ్మఇన్న రెడ్డి,గాదె వినోద్ రెడ్డి,గాదె బాల్ రెడ్డి,పల్లెర్ల చిన్నపు రెడ్డి బక్కని అశోక్, జగన్, కృష్ణ, శంకరయ్య, మహేష్ తదితరులు పాల్గొన్నారు.





### యంజాల నరసింహ యాదగిరి కుటుంబాలను

# పరామర్శించిన మందకృష్ణ మాదిగ

( మన సాక్షిగొంతుక ప్రతినిధి మహేశ్వరం జనవరి 17:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ మండల కేంద్రంలోని జెల్ పల్లి గ్రామంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు యంజాల నరసింహ మరణ వార్త తెలుసుకున్న మందకృష్ణ మాదిగ నరసింహ ఇంటికి వచ్చి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు ఎమ్మార్పీఎస్ కుటుంబ సభ్యులకు ఎప్పుడు అండగా ఉంటుందని తెలియజేశారు ఈ యొక్క కార్యక్రమంలో ఎమ్మెస్పీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు రావుగల బాబు మాదిగ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి ప్రశాంత్ మాదిగ ఎమ్మార్పీఎస్ నాయకులు కొత్తూరు రమేష్ మద్దిలేటి మాదిగ ఎస్.కె అఫ్జల్ జి ఆర్ దానయ్య వై శివకుమార్ జంగయ్య మహేందర్ ప్రవీణ్ యాదగిరి దర్శన్ రాకేష్ చిన్ని బి కుమార్ వెంకటేష్ సురేష్ ఆనంద్ మహేష్ కే శ్రీనివాస్ ఎంఆర్పిఎస్ నాయకులు గ్రామ ప్రజలు తదితరులు యొక్క కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది

### కొమురవెల్లిలో అవగాహన సదస్సు నిర్వహించిన

# సిద్దిపేట పోలీస్ కళాబృందం



మన సాక్షి గొంతుక, కొమురవెల్లి: సిద్దిపేట జిల్లా పోలీస్ కమిషనర్ ఎస్ రష్మీ పెరుమాళ్ ఐపిఎస్ ఆదేశాల మేరకు శనివారం రోజు పోలీస్ కళాబృందం కొమురవెల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని మల్లికార్జున స్వామి ఆలయం వద్ద రోడ్డు భద్రత, సైబర్ నేరాలు, డ్రగ్స్ దుష్ప్రభావాలు, పోక్సో చట్టం, సీసీ కెమెరాల ప్రాధాన్యం వంటి అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించడం జరిగినది. కళాబృందం సభ్యులు డయల్ 100 సేవల వినియోగం, బ్లూ కోల్ట్స్ స్పందన, హెల్మెట్ వినియోగం, మైనర్ రైడింగ్ ప్రమాదాలు, సైబర్ మోసాలకు గురైతే 1930 కాల్ చేయాల్సిన అవసరం వంటి విషయాలు వివరించారు. బ్యాంకులు ఎప్పుడూ ఓటీపీ అడగవని ప్రజలకు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఎఎస్ఐ సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ డ్రగ్స్ బారిన పడకుండా యువత జాగ్రత్తగా ఉండాలని, ఎక్కడైనా డ్రగ్స్ సరఫరా గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. మైనర్ కి వాహనం ఇవ్వకూడదు అని, ట్రాఫిక్ నిబంధనలు తప్పకుండా పాటించాలని, ఎక్కడైనా మి ఫోన్ పోగొట్టుకున్నట్లయితే వెంటనే సిఇఐఆర్ పోర్టల్ లో రిపోర్ట్ చేయాలని, గ్రామ భద్రత కోసం సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో పోలీస్ స్టేషన్ సిబ్బంది, కనువిప్పు కార్యక్రమం సిబ్బంది, భక్తులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

### ఆశ్రమ పాఠశాలకు మెరుగైన వసతుల

# కోసం కృషి చేస్తాం.



(మన సాక్షి గొంతుక) జనవరి 17,పినపాక ప్రతినిధి, గద్దల నాగేశ్వరరావు..భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కరకగూడెం మండలం చిరుమల్ల గ్రామ పంచాయతీలోనీ ఆశ్రమ పాఠశాలను సందర్శించిన టీపీసీసీ సభ్యులు డాక్టర్.చందా సంతోష్ కుమార్ మరియు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..విద్యే భవిష్యత్-పిల్లల చదువే లక్ష్యంగా క్షేత్రస్థాయి పరిశీలన లో భాగంగా...పాఠశాలలో విద్యార్థులకు అందుతున్న సదుపాయాలు, వసతులను పరిశీలించి ఇంకా మెరుగైన మౌలిక వసతులు కల్పించడానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి విద్యకు పెద్ద పీట వేస్తూ ప్రభుత్వ పాఠశాలలు మరియు ఆశ్రమ పాఠశాలల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించారని వారు పేర్కొన్నారు.అదేవిధంగా పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు నాయకత్వంలో ఆశ్రమ పాఠశాల అభివృద్ధి కొరకు అవసరమైన అన్ని చర్యలు తీసుకొని విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం కల్పించేందుకు నిరంతరం కృషి చేస్తామని,సంబంధిత అధికారులకు ఐటిడిఏ పిఓ మరియు జిల్లా కలెక్టర్ కు అలాగే సంబంధిత శాఖ మంత్రివర్యులకు స్వయంగా కలిసి నివేదిక అందించి మరింత అభివృద్ధి కొరకు కృషి చేస్తామని భరోసా ఇచ్చారు..ఈ కార్యక్రమంలోచిరుమల్ల సర్పంచ్ కొమరం సుగుణ-వెంకటేశ్వర్లు, కరకగూడెం సర్పంచ్ పోలేబోయిన సుజాత, మండల నాయకులు ఎర్ర సురేష్,చందా నాగేశ్వరరావు, పంచాయతీ సెక్రటరీ రామకృష్ణ ,కార్యకర్తలు వార్డు మెంబర్లు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల పట్ల అవగాహన సదస్సు చేపట్టిన మహేశ్వరం ఏసిపి చంద్రశేఖర్




**( మన సాక్షి గొంతుక ప్రతినిధి మహేశ్వరం జనవరి 17:)** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండల కేంద్రంలో భాగంగా కొత్తగూడ ఎక్స్‌రోడ్డు వద్ద ప్రజలకు రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో ముఖ్యంగా మద్యం సేవించి వాహనం నడపడం వల్ల కలిగే ప్రమాదాలు, శిక్షలు మరియు చట్టపరమైన చర్యలపై ప్రజలకు వివరించారు. మద్యం సేవించి వాహనం నడిపినట్లయితే జరిమానాలు, జైలు శిక్షలు, సామాజిక సేవ విధించే అవకాశాలు ఉన్నాయని తెలియజేశారు. అలాగే హెల్మెట్ మరియు సీట్ బెల్ట్ ధరించడం ఎంత ముఖ్యమో వివరించారు. మద్యం మత్తులో నిర్లక్ష్యంగా వాహనం నడపడం, తప్పు దారి (రాంగ్ రూట్)లో వెళ్లడం, ట్రాఫిక్ సిగ్నల్ జంప్ చేయడం, అధిక వేగంతో వాహనం నడపడం, ట్రిపుల్ రైడింగ్ చేయడం వంటి చర్యల వల్ల జరిగే తీవ్ర పరిణామాలను ప్రజలకు వివరించారు. ఇలాంటి తప్పిదాలకు పాల్పడితే డ్రైవింగ్ లైసెన్స్ రద్దు కావడం, జైలు శిక్ష పడే అవకాశం ఉందని హెచ్చరించారు. మద్యం మత్తులో వాహనం నడిపి ప్రాణాంతక ప్రమాదానికి కారణమైతే, హత్యకు సమానంకాని కుల్పబుల్ హొమిసైడ్ కేసుగా నమోదు చేసి చట్టప్రకారం కఠినంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. మద్యం సేవించి వాహనం నడిపిన ప్రభుత్వ ఉద్యోగులైతే, కోర్టు శిక్ష పడిన సందర్భంలో విధుల నుండి సస్పెండ్ చేయబడతారని స్పష్టం చేశారు. అదేవిధంగా సురక్షితంగా రోడ్డు దాటడం, లేన్ క్రమశిక్షణ పాటించడం వంటి అంశాలపై కూడా అవగాహన కల్పించారు. కార్యక్రమంలో విజువల్‌ఎయిడ్స్, పోస్టర్లు మరియు సాధ్యమైన చోట్ల ప్రత్యక్ష ప్రదర్శనలు ద్వారా ప్రజలకు సందేశం చేరవేశారు. రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, నిబంధనలు పాటిస్తేనే ప్రాణాలు కాపాడుకోవచ్చని ట్రాఫిక్ ఏసీపీ. మహేశ్వరం. ఏ.చంద్రశేఖర్.. మరియు ఎస్ హెచ్ ఓ కందుకూరు పిఎస్ . సీతారాం మరియు ట్రాఫిక్ ఎస్ఐ పాండు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొనడం జరిగింది ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# ఇటుక బట్టి పనిచేసే తల్లిదండ్రుల పిల్లల బాధ్యత మేం తీసుకుంటాం




**( మన సాక్షి గొంతుక ప్రతినిధి మహేశ్వరం జనవరి 17:)**రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండల కేంద్రంలోని గుమ్మడవల్లి గ్రామంలో.. పాఠశాలలో నూతన అడ్మిషన్లతో ఉత్సాహ వాతావరణంగుమ్మడవల్లి:గ్రామంలోని ఎంపియుపిఎస్ గుమ్మడవల్లి పాఠశాలలో ఈరోజు నూతన అడ్మిషన్లతో ఆనందోత్సాహ వాతావరణం నెలకొంది. ఏ.బి.ఐ. బ్రిక్స్ -- హజరత్ ఇటుక బట్టి యాజమాన్యం ఆధ్వర్యంలో ఒకటవ తరగతి నుంచి ఏడవ తరగతి వరకు 19 మంది విద్యార్థులు నూతనంగా అడ్మిషన్ పొందారు. అదేవిధంగా వీఎంబి -- సుమతి ఇటుక బట్టి యాజమాన్యం తరఫున మరో 14 మంది విద్యార్థులు పాఠశాలలో చేరారు. ఈ విధంగా ఈరోజు ఒక్కరోజే మొత్తం 33 మంది విద్యార్థులు నూతనంగా పాఠశాలలో జాయిన్ కావడం విశేషం. ప్పటికే పాఠశాలలో ఉన్న 88 మంది విద్యార్థులతో కలిపి, నూతన అడ్మిషన్ల అనంతరం పాఠశాలలో విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరగడం పట్ల పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయ బృందం హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం. ధర్మానాయక్ మాట్లాడుతూ -- "నూతనంగా విద్యార్థులు పాఠశాలలో చేరడం మా పాఠశాలపై గ్రామ ప్రజల విశ్వాసానికి నిదర్శనం. ఇది మా ఉపాధ్యాయుల కృషికి, పాఠశాల అభివృద్ధికి మంచి సూచిక. రాబోయే రోజుల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తాము" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎన్. శ్రీకాంత్, విజయదుర్గ, భరత్ కుమార్, అహ్మద్ బీ పాల్గొని నూతనంగా చేరిన విద్యార్థులను ఆత్మీయంగా స్వాగతించారు. అలాగే ఇటుక బట్టి యాజమాన్యం కూడా కార్యక్రమంలో పాల్గొని పాఠశాలకు తమ సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చారు. నూతన అడ్మిషన్లతో ఎంపియుపిఎస్ గుమ్మడవల్లి పాఠశాలలో కొత్త ఉత్సాహం, ఉత్సవ వాతావరణం నెలకొంది. భవిష్యత్తులో పాఠశాల మరింత అభివృద్ధి సాధిస్తుందని గ్రామస్థులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

### రోడ్డు ప్రమాదంలో గాయపడిన, రిపోర్టర్ రాంబాబు ను పరామర్శించిన, యం ఆర్ పి యస్.

# మాజీ మండల అధ్యక్షుడు తలికముళ్ళ, దాస్:



యం ఆర్ పి యస్. మాజీ మండల అధ్యక్షుడ తడిక ముళ్ళ దాసు

**సత్తుపల్లి జనవరి17 మన సాక్షి న్యూస్:** ఇటీవల సత్తుపల్లి పట్టణంలోని రాణీ సెలబ్రేషన్ పంక్షన్ హాలు వద్ద,బైక్ పై వస్తుండగా సత్తుపల్లి నుండి అతి వేగంగా వస్తున్న రేజర్ల గ్రామానికి చెందిన మల్లెల శ్రీనివాసరావు కారు ఢీ కొనడంతో సత్తుపల్లి మన సాక్షి గొంతుక, దినపత్రిక రిపోర్టర్ నల్లశీటి రాంబాబు వెన్నుపూసకు కనిపించని బలమైన దెబ్బ తగిలి అక్కడిక్కడే కుప్ప కూలిపోగా అక్కడ ఉన్న కొందరు లేపి సత్తుపల్లి పట్టణంలోని రఘురామ్ ఆర్థోపెడిక్ ఆసుపత్రి కి తీసుకెళ్ళిన విషయం పాఠకులకు విదితమే. అనంతరం ఖమ్మం నగరంలోని వేద ఆసుపత్రిలో వైద్యం తీసుకొని తిరిగి రాంబాబు మండల పరిధిలోని సిద్దారం గ్రామంలో గల తన స్వగృహానికి వచ్చిన విషయం తెలుసుకొని,నల్లంటీ అశోక్,గోలమూడి శ్రీనివాసరావు, దేవయ్య, దాసు,కలసి పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. రాంబాబు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నేత,పెద్దలు రేజర్ల గ్రామ వాసి సుబ్బారెడ్డి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారని న్యాయం కోసం వేచి చూస్తునన్నారు. సుమారుగా మూడు నెలలపాటు, విశ్రాంతి తీసుకోవాలని కుటుంబ పోషణ కష్టంగా మారుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.



### సమ్మక్క సారక్కను దర్శించుకున్న

# జర్నలిస్ట్ రాజగోపాల్ కుటుంబం...



**మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ జనవరి 17 హైదరాబాద్** బాలానగర్ గౌతమ్ నగర్ ప్రాంతానికి చెందిన ప్రముఖ జర్నలిస్ట్ సీనియర్ పాత్రికేయులు రాజగోపాల్ తన కుటుంబంతో మేడారం సమ్మక్క సారక్క ను దర్శనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉండాలని పేద మధ్యతరగతి ప్రజలు ఆయురారోగ్యాలతో క్షేమంగా ఉండాలని ఆయన కోరుకున్నట్లు తెలిపారు. మేడారంలో ప్రభుత్వం భక్తులకు ఏటువంటి ఇబ్బందులు లేకుండా ప్రత్యేకంగా తీసుకున్నటువంటి చర్యలు చాలా సంతోషాన్నిచ్చాయని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు గడ్డమీది రాజు ప్రతిభ ప్రణయ్ పావని దొమ్మడి జయప్రద దొమ్మటి సారంగపాణి రవళి లోకేష్ గౌడ్ పావని గడ్డమీది కృష్ణమూర్తి ప్రమీల తడుక ధనలక్ష్మి సుశీల శ్రీరామ్ గౌడ్ తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

### శాఖాజిపురం ప్రాథమిక పాఠశాల

# ముందు మురికి నీటి కూపం



**మన సాక్షి గొంతుక ప్రతినిధి గుర్రంపోడు:**గుర్రంపోడు మండలంశాఖాజిపురం గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ముందు మొత్తం మురికి నీరు నిలువ ఉండి, పరిసర ప్రాంతం పూర్తిగా చిదారంగా మారింది. డ్రైనేజీ సౌకర్యాలు లేకపోవడం వల్ల పాఠశాల గేటు ముందు దుర్వాసనతో కూడిన అపరిశుభ్ర వాతావరణం నెలకొంది. ఈ పరిస్థితుల్లో పాఠశాలకు వచ్చే చిన్నారులు అనారోగ్యానికి గురయ్యే ప్రమాదం ఉందని తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దోమల బెడద పెరిగి జ్వరాలు, చర్మవ్యాధులు వచ్చే అవకాశాలు ఉన్నాయని భయపడుతున్నారు. దీంతో పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకు పంపాలంటే ఆలోచించాల్సిన పరిస్థితి ఏర్పడిందని వారు వాపోతున్నారు. పాఠశాల ముందు ఉన్న మురికి నీటిని వెంటనే తొలగించి, శాశ్వత డ్రైనేజీ ఏర్పాటు చేయాలని, పరిసరాలను శుభ్రపరచాలని గ్రామ ప్రజలు మరియు తల్లిదండ్రులు సంబంధిత అధికారులను కోరుతున్నారు. సమస్యను వెంటనే పరిష్కరించకపోతే విద్యార్థుల భద్రత, ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం పడే అవకాశం ఉందని హెచ్చరిస్తున్నారు.

### ఈనెల 23న శ్రీ బ్రహ్మసూత్ర మరకత శివాలయానికి

# రానున్న సినీ నటుడు సుమన్ గౌడ్



**మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి: (రాజేష్ గౌడ్ గండేటి):** ఈనెల 23న శంకర్‌పల్లి పరిధిలోని చందిప్ప గ్రామంలో గల శ్రీ బ్రహ్మసూత్ర మరకత శివాలయానికి సినీ నటుడు సుమన్ గౌడ్ రానున్నారని ఆలయ ప్రచార కమిటీ చైర్మన్ దయాకర్ రాజు తెలిపారు. శనివారం దయాకర్ రాజు స్వామి సన్నిధానంలో సుమన్ కు శివాలయానికి ఆహ్వానించారు. తప్పకుండా మహిమగల పురాతన శివాలయానికి వచ్చి స్వామివారికి అభిషేకం చేస్తానని సుమన్ గౌడ్ చెప్పారు.

# మాతృదేవోభవ పితృదేవోభవ జన్మనిచ్చినందుకు రుణం తీర్చుకోవాలి కానిస్టేబుల్ కోడగంటి వెంకటేష్



( మన సాక్షి గొంతుక ప్రతినిధి మహేశ్వరం జనవరి 17:)లింగన్నపల్లి గ్రామంలో కొడగంటి బాలయ్య, అంజిలమ్మ జ్ఞాపకార్ధంగా గ్రామంలో వివిధ హోదాలలో ఉన్న అందరిని ఘనంగా సన్మానం కొడగంటి వెంకటేష్ (కానిస్టేబుల్, తెలంగాణ ఉద్యమ కారుడు )మరియు వారి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో గ్రామ ప్రభుత్వ, ప్రవేట్ జాబులు, యావత ను, గ్రామ పెద్దలను చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమం తల్లిదండ్రుల అవశ్యాకతను వివరిస్తూ ప్రతి ఒకరు,తల్లిదండ్రుల గౌరవించుకోవాలి. మాత్రుమూర్తి అంటేఆమె మనకు జీవితంలోనే మొదటి గురువు, ఆదరణ, ప్రేమ, మార్గదర్శనం ఇవ్వడంలో ఆమె పాత్ర అమూల్యం. తల్లి ప్రేమ, ఆమె త్యాగం, మరియు ఆమె ఇచ్చే మార్గనిర్దేశనం మన జీవితానికి బలమైన పునాది లాంటిది. తల్లి అనేది ప్రతి ఒక్కరి జీవితంలో ఒక గొప్ప మార్గదర్శక శక్తి., వారూ పిల్లల జీవితాల్లో ఎంతో ప్రాముఖ్యమైన పాత్ర పోషిస్తారు. వాళ్లు పిల్లలకు మార్గనిర్దేశకులు, శ్రేయోభిలాషులు, ప్రేమను, భద్రతను అందించే వారు. అందుకే తల్లిదండ్రులు అంటే తల్లి మరియు తండ్రి, వారు మనకు జన్మనిచ్చి, ప్రేమ, సంరక్షణ, మార్గదర్శకత్వం అందించి, జీవితంలో ముందుకు నడిపించే దేవతలు వంటివారు. తల్లి ఆప్యాయత, తండ్రి ధైర్యం, విలువలను నేర్పించి, పిల్లల భవిష్యత్తు కోసం నిస్వార్థంగా కృషి చేస్తారు, అందుకే వారిని గౌరవించివారు మనకు ఈ ప్రపంచంలోకి రావడానికి కారణం, మనకు ప్రాణం పోసినవారు.అమ్మ పాలు, అమ్మ స్పర్శతో మొదలుకొని, వారు మనకు ఎల్లప్పుడు ప్రేమ, సాంత్వన అందిస్తారు.తండ్రి ధైర్యం, కష్టపడే తత్వం, నైతిక విలువలను నేర్పిస్తారు. తల్లి నేర్పిన త్యాగ భావం, ప్రేమను పెంపొందిస్తారు."మాతృదేవో భవ, పితృదేవో భవ" (తల్లి దైవంతో సమానం, తండ్రి దైవంతో సమానం) వంటి సూక్తులు వారి గొప్పతనాన్ని తెలియజేస్తాయి.తల్లి దండ్రులు వారి కృషి, ప్రేమ వల్లే మనం మంచి వ్యక్తులుగా సమాజ సేవా కార్యక్రమాలు చేయాలి.యువత నిర్మాణం అంటే భవిష్యత్తులో నాయకులుగా మారడానికి యువతను సిద్ధం చేసే ప్రక్రియ . యువత దశ అనేది ఒక నిర్మాణాత్మక యుగం, ఇది యువతను పెంచుతుంది మరియు జాతీయ అభివృద్ధికి అర్థవంతంగా దోహదపడేలా చేస్తుంది.యువత అనేది సమాజంలో ఆశ మరియు కొత్త ప్రారంభాలకు చిహ్నం . యువత తమ ఉత్సాహం, శక్తి మరియు అభిరుచి ద్వారా సానుకూల మార్పును సృష్టించే శక్తిని కలిగి ఉంటారు. దేశ నిర్మాణంలో యువత పాత్ర అపారమైనది, ఎందుకంటే వారు కొత్త ఆలోచనలను తీసుకురాగలరు, సామాజిక దురాచారాలను సవాలు చేయగలరు మరియు సమానత్వం కోసం పనిచేయగలరు.ఇట్టి కార్యక్రమంలో కొడగంటి కృష్ణయ్య, అంజిలయ్య, శ్రీను గ్రామ పెద్దలు,, వివిధ పార్టీల యువకులు పాల్గొన్నారు

# జిల్లాలో మున్సిపల్ వార్డుల రిజర్వేషన్లఖరారు



మన సాక్షి గొంతుక న్యూస్ మంచిరియాల్ :మంచిర్యాల జిల్లామున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలోని మున్సిపల్ వార్డుల రిజర్వేషన్లు ఖరారు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్, మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ మహమ్మద్ విలాయత్ అలీ లతో కలిసి గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో జిల్లాలోని మున్సిపల్ వార్డుల వారీగా రిజర్వేషన్ కేటాయింపు ప్రక్రియ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 60 డివిజన్లు, బెల్లంపల్లి మున్సిపల్ పరిధిలో 34 వార్డులు, చెన్నూర్ మున్సిపల్ పరిధిలో 18 వార్డులు, క్యాతనపల్లి మున్సిపల్ పరిధిలో 22 వార్డులు, లక్షెట్టిపేట మున్సిపల్ పరిధిలో 15 వార్డులకు రిజర్వేషన్ల ప్రక్రియ పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. షెడ్యూల్డ్ కులములు, షెడ్యూల్డ్ తెగలు, వెనుకబడిన తరగతులు, జనరల్ మహిళ, జనరల్ స్థానాలకు రిజర్వేషన్లు కేటాయించడం జరిగిందని తెలిపారు. రిజర్వేషన్ ప్రక్రియ పూర్తి పారదర్శకంగా జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్లు, ఎన్నికల విభాగం అధికారులు, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# తూప్రాన్ మున్సిపల్ లో వార్డుల వారిగా రిజర్వేషన్ లు





మెదక్ జిల్లా మనసాక్షి ప్రతినిధి (సిజిఆర్ ) జనవరి17. తూప్రాన్ పట్టణ మున్సిపాలిటీలో పోలింగ్ కేంద్రాల వారిగా ఓటర్ జాబితాను అధికారులు విడుదల చేశారు అదేవిధంగా వార్డుల వారిగా రిజర్వేషన్లను మున్సిపల్ కమిషనర్ పాతూరి గణేష్ రెడ్డి ఆధ్వర్యంలో 16 వార్డులగాను రిజర్వేషన్లను విడుదల చేశారు 32 కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు మొత్తం 20,259 ఓటర్లు ఉన్నట్లు ప్రకటించారు పోలింగ్ సౌలభ్యం కోసం ఓటర్ జాబితా సిద్ధం చేశారు 1 వార్డ్ ఓసి వుమెన్ 2 ఓసి జనరల్ 3 ఓసి జనరల్ 4 ఎస్టి జనరల్ 5 బీసీ జనరల్ 6 ఓసి ఉమెన్ 7 బిసి జనరల్ 8 బీసీ ఉమెన్ 9 బీసీ జనరల్ 10 ఎస్సీ ఉమెన్ 11ఎస్సీ జనరల్ 12 బిసి ఉమెన్ 13 ఓసి జనరల్ 12 బీసీ ఉమెన్ 13 వార్డ్ ఓసీ జనరల్ 14 ఓసి ఉమెన్ 15 ఓసి ఉమెన్ 16 ఓసి ఉమెన్ వార్డులకు మున్సిపల్ సిబ్బంది రిజర్వేషన్లను విడుదల చేశారు

# 27వ వార్డు ఎస్సీ రిజర్వేషన్ యధావిధిగా కొనసాగించాలి



**మెదక్ జిల్లా మనసాక్షి ప్రతినిధి (సిజిఆర్) జనవరి17** మెదక్ పట్టణంలోని 27వ వార్డును ఎస్సీ రిజర్వేషన్ వార్డుగానే యథావిధిగా కొనసాగించాలని ఎస్సీ కాలనీ యువజన నాయకులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఎస్సీ వార్డుపై అగ్రవర్ణాల ఆధిపత్యం సాధించేందుకు కొందరు కుట్రలు, కుతంత్రాలు పన్నుతున్నారని తీవ్రంగా ఆరోపించారు. మెదక్ పట్టణంలోని స్లమ్ ఏరియా అయిన గోల్కొండ వీధి ఎస్సీ కాలనీ అత్యంత వెనుకబడిన ప్రాంతమని, దారిద్రరేఖకు దిగువన జీవిస్తున్న అమాయక ఎస్సీ ప్రజలను మాయమాటలు, ఆర్థిక ప్రలోభాలతో మరోసారి మోసం చేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో కూడా ఇలాంటి ప్రయత్నాలు జరిగాయని, ఎలాంటి అభివృద్ధి లేకుండా ఎస్సీ ప్రజలు నిర్లక్ష్యానికి గురయ్యారని పేర్కొన్నారు.27వ వార్డులో మొత్తం 1140 జనాభా ఉండగా, అందులో 1050 మంది మాదిగ కులానికి చెందిన ఎస్సీ ఓటర్లు నివసిస్తున్నారని తెలిపారు. మహిళలు, యువకులు ఉపాధి అవకాశాలు లేక నిస్సహాయ స్థితిలో జీవిస్తున్న ఈ కాలనీకి ఎస్సీ రిజర్వేషన్ అత్యంత అవసరమని అన్నారు.నిబంధనల ప్రకారం ఎస్సీ రిజర్వేషన్‌కు పూర్తి అర్హత ఉన్నప్పటికీ, రియల్ ఎస్టేట్ దందా వర్గాలు మరియు కొందరు అగ్రవర్ణ శక్తులు ఈ వార్డును జనరల్ వార్డుగా ప్రకటింపజేయాలని ప్రయత్నించడం మోసం, దగా అని పేర్కొన్నారు. మెజారిటీ ఎస్సీ ప్రజల ప్రమేయం లేకుండా కొందరు కావాలని కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. ఇకపై అగ్రకులాల ఆధిపత్యాన్ని సహించేది లేదని, ఎస్సీ ప్రజలు కలిసికట్టుగా ఈ కుట్రలను తిప్పికొట్టేందుకు కార్యచరణ ప్రకటించుకుంటామని తెలిపారు. స్వాతంత్ర్యం వచ్చి ఎన్నేళ్లు గడిచినా రాజకీయంగా, ఆర్థికంగా, ఉపాధి పరంగా అభివృద్ధి చెందలేకపోయామని, ఇకపై మా ప్రాంతాన్ని మేమే పరస్పర సహకారంతో అభివృద్ధి చేసుకుంటామని స్పష్టం చేశారు.ప్రకటించిన జనరల్ రిజర్వేషన్ల వల్ల 27వ వార్డుకు ప్రమాదం పొంచి ఉందని, కావున ఈ వార్డును ఎస్సీ రిజర్వేషన్ కిందనే కొనసాగించాలని వారు ప్రభుత్వాన్ని, ఎన్నికల అధికారులను కోరారు.

# రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత...



మన సాక్షి గొంతుక న్యూస్ రామకృష్ణాపూర్ : తెలంగాణ రాష్ట్ర రోడ్డు భద్రతా సెల్ (పోలీస్, ట్రాన్స్‌పోర్ట్ మరియు హెల్త్ విభాగాలు) వారి పిలుపు మేరకు " ఎరివే ఏ లైవ్ -- 2026" రోడ్డు భద్రతా అవగాహన కార్యక్రమాన్ని మొత్తం 10 రోజుల పాటు నిర్వహించనున్నట్లు రామకృష్ణాపూర్ ఎస్సై లింగంపల్లి భూమేష్ తెలిపారు ఈ కార్యక్రమంలో భాగంగాడే --3 (విద్యార్థినీ, విద్యార్థులకు అవగాహన కార్యక్రమంలో భాగంగా తవక్కల్ హై స్కూల్ విద్యార్థులకు రామకృష్ణాపూర్ పోలీస్ వారి రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్ ఎస్సై లింగంపల్లి భూమేష్ మాట్లాడుతూ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలను నివారించడంలో ప్రజల పాత్ర ఎంతో కీలకమని, ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలు పాటించి తమ ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలను కూడా కాపాడాలని సూచించారు అఈ అరివే ఏ లైవ్ -- 2026 కార్యక్రమం ద్వారా రోడ్డు ప్రమాదాల సంఖ్యను తగ్గించి, ప్రజలను సురక్షితంగా గమ్యస్థానాలకు చేరేలా చేయడమే ముఖ్య ఉద్దేశ్యమని రామకృష్ణాపూర్ పట్టణ ఎస్సై భూమేష్ తెలిపారు ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తవక్కల్ హై స్కూల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# ఆర్ అండ్ బి శాఖ మౌనానికి అర్థం ఏమిటి..?



**(మన సాక్షి గొంతుక ) జనవరి 17,పినపాక ప్రతినిధి- గద్దల నాగేశ్వరరావు..**అశ్వాపురం మండల కేంద్రంలో నాలుగు కోట్ల రూపాయలతో చేపట్టిన సైడ్ డ్రైనేజీ,సెంటర్ లైటింగ్,రోడ్డు విస్తరణ పనుల్లో పూర్తిగా నియమ నిబంధనలను పాటించకుండా,నిర్లక్ష్యపూరితంగా,అధికారుల పర్యవేక్షణ కరువై గుత్తేదారు తన ఇష్టానుసారంగా నిర్మిస్తున్నారని సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు గద్దల శ్రీనివాసరావు అన్నారు.శనివారం అశ్వాపురంలో డ్రైనేజీ నిర్మాణాన్ని పరిశీలించిన అనంతరం స్థానిక సిఐటియు కార్యాలయంలో ఆయన విలేఖరులతో మాట్లాడుతూ డ్రైనేజీ నిర్మాణంలో నియమ నిబంధనలను విస్మరించారని,ఇప్పుడు నిర్మిస్తున్న ఆర్ అండ్ బి రహదారి కంటే డ్రైనేజీ లెవల్ ఎత్తు ఎక్కువగా ఉందని,వర్షాకాలంలో రోడ్డు మీద నీళ్లు డ్రైనేజీ లోకి వెళ్ళటం ఏమోకానీ డ్రైనేజీ నీళ్లు మాత్రం రోడ్డుమీదకు మాత్రం ఖచ్చితంగా వచ్చి నిలుస్తాయన్నారు.సగటు మానవుడికి కూడా అర్థమయ్యే ఈ లెవెల్ మరి అధికారులకు,నిర్మిస్తున్న గుత్తేదారుకు ఎందుకు అర్థం కావట్లేదని,ఒకవేళ ఏదో పనిని దులుపుకుపోయే పని చేసి పనిని పూర్తి చేద్దాం అని వారనుకుంటే రేపు రోడ్డుపై నీళ్లు నిలిచి రోడ్లు ధ్వంసమై కోట్ల రూపాయలు బూడిదలో పోసిన పన్నీరు లాగా అవుతుందని,ఈ ప్రజా ధనం దుర్వినియోగమైతే దానికి కారణం ఎవరని ఆయన దుయ్యబట్టారు.ఈ నాణ్యత లేని,నిబంధనలకు లేని నిర్మాణాలపై పత్రికలలో, సోషల్ మీడియాలో వార్తలు వస్తున్నా కనీసం అధికారులు తనిఖీలు నిర్వహించకుండా,ఈ నిర్మాణాలను పరిశీలించకుండా ఏమి చేస్తున్నారని ఆయన అన్నారు.ఈ విషయంపై వ్యాపారస్తుల్లో,గ్రామ ప్రజల్లో అనుమానాలు రేకెత్తాయని ఈ రోజు వాస్తవం కూడా అలాగే ఉందని,అనుమానాలను నివృత్తి చేయాల్సిన అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నారని,నిబంధనలకు లేని నిర్మాణాన్ని ఆపాలని,ఖచ్చితంగా డ్రైనేజీ లెవల్ కు రోడ్డు ను ఎత్తుకు లేపి నిర్మించాలని,కాదు కూడదు మేము ఇలాగే చేస్తాం అంటే ప్రజలతో,ప్రజాసంఘాలతో,కలిసొచ్చే పార్టీ లతో కలిసి సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ప్రజాధనాన్ని దుర్వినియోగం అయ్యే ఈ రోడ్డు నిర్మాణాన్ని అడ్డుకుంటామని,అధికారులు ఇప్పటికైనా సంబంధిత నిర్మాణాలపై సమీక్ష జరిపి చర్యలు తీసుకోవాలని,ఈ నిర్మాణాలపై విజిలెన్స్ కమిటీ లతో ఉన్నత అధికారులు తనిఖీ లు నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు.



### నూతన సర్పంచ్ లు శిక్షణ కార్యక్రమాలకు తప్పక

## హాజరు కావాలన్నా జిల్లా కలెక్టర్

**మెదక్ జిల్లా మనసాక్షి ప్రతినిధి (సిజిఆర్) జనవరి17** మెదక్ జిల్లా కేంద్రంలోని డిగ్రీ కళాశాల ఆర్ట్స్ క్యాంపస్లో సర్పంచుల అవగాహన కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లను కలెక్టర్ శనివారం పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పల్లె పాలనపై పట్టు సాధించే విధంగా ఈనెల 19 నుండి 23 వరకు ఐదు రోజులపాటు 492 మంది సర్పంచులకువిడతల వారీగా శిక్షణ కార్యక్రమాలు. ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు.నూతన సర్పంచ్లకు తెలంగాణ పంచాయతీరాజ్ చట్టం 2018 ప్రకారం పంచాయతీ అధికారాలు, సర్పంచ్లు, ఉప సర్పంచ్లు, , బాధ్యతలపై, గ్రామసభలు, పంచాయతీ సమావేశాల నిర్వహణను వివరించనున్నారు. గ్రామాల్లో పారిశుద్ధ్యం, తాగునీటి సరఫరా, ప్రజారోగ్యంపై అవగాహన .కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి వచ్చే నిధుల వినియోగం, చేపట్టనున్న పనులు, పన్నుల వసూళ్లు, సంబంధిత 24 అంశాలపై సుదీర్ఘంగా వివరించనున్నారని చెప్పారు.ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ ఎల్లయ్య, డిపిఓ యాదయ్య సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## మృతిని కుటుంబానికి ఆర్థిక సహాయం...

**మన సాక్షి గొంతుక /తొర్రూరు జనవరి 17.**తొర్రూరు మండలం అమ్మపురం గ్రామానికి చెందిన రాగి తిరుమలాచారి ఇటీవలి కాలంలో అకాల మరణం చెందగా.. అతని కుటుంబ సభ్యులకు అమ్మపురం గ్రామానికి చెందిన నవయుగ యూత్ చేదోడుగా నిలబడింది. మృతుడు రాగి తిరుమలాచారి కి భార్య, ఇద్దరు కూతుర్లు అతని అకాల మరణంతో తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లోకి వెళ్లారు కుటుంబానికి ఆసరాగా ఉన్న తండ్రి లేకపోవడంతో బాలికల జీవనోపాధి, విద్య, భవిష్యత్తుపై తల్లి ఆందోళన చెందుతున్న పరిస్థితి నెలకొంది. ఈ విషయం తెలుసుకున్న అమ్మపురం నవయుగ యూత్ అధ్యక్షులు మార్గ ప్రకాష్ గౌడ్, సభ్యులు మానవీయ కోణంలో స్పందించి బాధిత కుటుంబానికి అండగా నిలిచారు. యూత్ సభ్యులు స్వచ్ఛందంగా దాతల నుండి విరాళాలు సేకరించి సుమారు 32వేల రూపాయలను బాలికల చదువు కొనసాగేందుకు అవసరమైన ఆర్థిక సహాయాన్ని గ్రామ సర్పంచ్ ముద్దం సునీత వీరారెడ్డి, శాఖ అధ్యక్షులు తీగల కృష్ణారెడ్డి సమక్షంలో దాతలు, యూత్ సభ్యులతో కలిసి ప్రకాష్ గౌడ్ బాధిత కుటుంబానికి అందించారు. యూత్ సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



### కాంగ్రెస్ ప్రభుత్వానికి మున్సిపల్ ఎన్నికల్లో

## ఓటర్లు బుద్ధి చెప్పాలి

**మెదక్ జిల్లా మనసాక్షి ప్రతినిధి (సిజిఆర్) జనవరి17 నర్సాపూర్** నియోజవర్గం నర్సాపూర్ మున్సిపాలిటీ పట్టణంలో ప్రచారం లో భాగంగా ఎమ్మెల్యే వాకిటి సునీతాలక్ష్మారెడ్డి నర్సాపూర్ తాజా మాజీ మున్సిపల్ చైర్మన్ దుర్గప్పగారి అశోక్ గౌడ్.సునీతాలక్ష్మారెడ్డి మాట్లాడుతూ 'ప్రజలను మోసం చేస్తున్న ప్రభుత్వం'కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు ఇచ్చిన 12 హామీలు నెరవేర్చకుండా ప్రజలను మోసం చేస్తుందని నర్సాపూర్ మున్సిపాలిటీ పరిధిలో ప్రచారం నిర్వహించి కాంగ్రెస్ చేసిన మోసాలను స్థానికులకు వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. మహిళలకు రూ.2500, వికలాంగులకు రూ.6000 పెన్షన్, స్కూటీలు ఇవ్వకుండా 6 గ్యారంటీల హామీలతో ముందుకు వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు ప్రభుత్వం ప్రజలను మోసం చేసిందని ఆరోపించారు



### హమాలీ సంఘం కు ఆర్థిక సహాయం

## అందించిన మబ్బు పరశురామ్

**మన సాక్షి గొంతుక న్యూస్/లింఘాల ఘనపురం:**మండలంలోని కళ్లెం గ్రామం లోని హమాలీ సంఘము కమిటీ వారికీ ఈ నెల 18 వ తేదీన జరుగుతున్న అఖిల భారత స్థాయి ముగింపు ఉత్సవాల కు హాజరువుతున్న సందర్భంగా క్షేమంగా వెళ్లి రావాలని వారికి దళితరత్న,అంబేద్కర్ జాతీయ అవార్డుల గ్రహీత మబ్బు పరశు రామ్(లెక్చరర్) 3 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు.ఈ కార్యక్రమంలోహమాలీసంఘమునాయకులురవి,రాజు,అబ్బయ్య,నర్సయ్య , కనకరాజు,పరశురాములు, మహేష్ మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## శంకర్‌పల్లి పురపాలక సంఘం రిజర్వేషన్లు ఖరారు




**మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి: (రాజేష్ గౌడ్ గండేటి):** శంకర్‌పల్లి పురపాలక సంఘం పరిధిలో 15 వార్డులకు గాను రాష్ట్ర ఎన్నికల సంఘం శనివారం రిజర్వేషన్లను ప్రకటించింది. రిజర్వేషన్లు అనుకూలంగా వచ్చిన వారిలో ఆశలు చిగురించడంతో రిజర్వేషన్లు అనుకూలంగా రానివారు నిరాశతో భవిష్యత్తు వ్యూహం కోసం సిద్ధమవుతున్నారు. ఏ వార్డులో తమకు అనుకూలమైన రిజర్వేషన్ వచ్చింది? ఎక్కడ పోటీ చేయాలి? ఎక్కడ పోటీ చేస్తే తమ విజయం ఖాయం? అనే లెక్కలు వేయడంలో నిమగ్నమయ్యారు. సర్పంచ్ ఎన్నికలు పూర్తయి గ్రామ పంచాయతీల పాలకవర్గాలు ఏర్పాటు కావడం తదనంతరం మున్సిపల్ ఎన్నికల రిజర్వేషన్లు ప్రకటించడంతో మరో మారు ఎన్నికల వేడి కనిపిస్తోంది. పార్టీ పరంగా జరిగే మున్సిపల్ వార్డు ఎన్నికలలో అధికార కాంగ్రెస్ పార్టీ, బిజెపి, బిఆర్ఎస్ పార్టీల తరఫున అభ్యర్థులు పోటీలో ఉండే అవకాశాలు కనిపిస్తున్నాయి. పార్టీ నుండి టికెట్ ఇవ్వకపోతే ఇండిపెండెంట్ అభ్యర్థులుగా కూడా చాలా మంది ఆశావాహులు ఉన్నారు. ఇప్పటికే అధికారులు ఓటర్ జాబితాను సిద్ధం చేయడంతో పాటు పోలింగ్ కేంద్రాల వివరాలను కూడా అధికారికంగా ప్రకటించారు. మున్సిపల్ పరిధిలో 15 వార్డులు ఉండగా 21వేల 401 మంది ఓటర్లు ఉండగా 10వేల 850 మంది మహిళా ఓటర్లు 10వేల 551 మంది పురుషులు ఉన్నారు.మున్సిపల్ పరిధిలో 15 వార్డులకు సంబంధించి రిజర్వేషన్లువార్డు 1 ఎస్సీ (జనరల్), వార్డు 2 ఓసి (మహిళ), వార్డు 3 బిసి (మహిళ), వార్డు 4 ఓసి (మహిళ), వార్డు 5 బిసి (జనరల్), వార్డు 6 ఎస్సీ (మహిళ), వార్డు 7 ఎస్సీ (జనరల్), వార్డు 8 ఓసి (మహిళ), వార్డు 9 ఎస్టీ ( జనరల్), వార్డు 10 ఓసి (మహిళ), వార్డు 11 ఓసి (మహిళ), వార్డు 12 (జనరల్), 13 బీసీ (జనరల్), వార్డు 14 (జనరల్), వార్డు 15 (జనరల్) లుగా రిజర్వేషన్లు ఖరారు కాగా.. చైర్మన్ స్థానం జనరల్ కేటగిరీకి కేటాయించడంతో పోటి రసవత్తరంగా ఉండే అవకాశాలు కనిపిస్తున్నాయి. గతంలో జనరల్ మహిళకు కేటాయించడంతో ఈసారి జనరల్ స్థానానికి రిజర్వు చేశారు. వార్డు కౌన్సిలర్ సభ్యులుగా ఎన్నికైన అనంతరం చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక జరగనుంది. చైర్మన్ పీఠాన్ని అధికార కాంగ్రెస్ పార్టీతో పాటు బిజెపి, బిఆర్ఎస్ పార్టీలో కూడా చైర్మన్ పై కన్నేసినట్టు తెలుస్తోంది. చైర్మన్ పీఠం దక్కించుకునేది ఎవరో కొన్ని రోజులు వేచి చూడాల్సిందే.

## తీన్మార్ మల్లన్న పుట్టినరోజు సందర్బంగా పండ్లు,బ్రెడ్ పంపిణి

**-- తెలంగాణ భవిష్యత్తు సిఎం తీన్మార్ మల్లన్న**

**-- టీఆర్పీ జిల్లా కార్యదర్శి చిర్ర వీరాస్వామి**



**మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:**తెలంగాణ రాజ్యాధికార పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు,ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న పుట్టినరోజు సందర్భంగా లింగాల గణపురం మండల తెలంగాణ రాజ్యాధికార పార్టీ ఆధ్వర్యంలో జనగామలోని రాజరాజేశ్వరి అనాధ వృద్ధాశ్రమంలో వృద్ధులకు పండ్లు,బ్రెడ్ పంపిణీ చేసి ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా తెలంగాణ రాజ్యాధికార పార్టీ జనగాం జిల్లా కార్యదర్శి చిర్ర వీరస్వామి మాట్లాడుతూ మల్లన్న ఆరోగ్యంతో సంతోషంగా ఉండాలని కోరుకుంటూ,రాబోయే రోజుల్లో ముఖ్యమంత్రి అవ్వాలని పేదవారి బతుకులు మార్చాలని ఆశిస్తున్నామని, నిరుద్యోగ యువత కోసం అనునిత్యం తపన పడే మల్లన్న ఎన్నో అక్రమ కేసులను ఎదుర్కొని ఎమ్మెల్సీ గా ఎన్నికై ప్రజలకోసం తన గళం గట్టిగా విప్పుతున్నాడని, మల్లన్న నాయకత్వాన్ని ప్రజలు బలపర్చాలని అన్నారు.కార్యక్రమం లో లింగాలఘణపురం పార్టీ అధ్యక్షులు శాడ నరేష్,ప్రధాన కార్యదర్శి ఆకుల నర్సిములు, కేమిడి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు రైతు భరోసా డబ్బులు వెంటనే వేయాలి....



**మన సాక్షి గొంతుక, జనవరి 17,పినపాక ప్రతినిధి, గద్దల నాగేశ్వరరావు**రైతు భరోసా డబ్బులను రైతుల ఖాతాల్లో వెంటనే వేయాలని బిఆర్ఎస్ పార్టీ నాయకులు అశ్వాపురం మాజీ ఉపసర్పంచ్ భూక్య చందులాల్ అన్నారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ సంక్రాంతి పండగ లోపే రైతులకు రైతు భరోసా డబ్బులను అకౌంట్లో జమ చేస్తామని సీఎం చెప్పిన మాటలకే భరోసాలేదాఅన్నారు. గత సీజన్లో ఎన్నో వాతావరణ అవాంతరాలను ఎదుర్కొని సేద్యంలో తీవ్ర నష్టాలను సవి చూసిన రైతులు వాటిని అధిగమిస్తూనే రబీ వ్యవసాయానికి సిద్ధమయ్యారన్నారు. అయితే ముఖ్యమంత్రి పండుగకు ముందు రైతు భరోసా అంశంపై రైతులకు తీపి కబురు తెలపడంతో వారు ఎంతగానో ఆశపడ్డారన్నారు. రైతు భరోసా సహాయం ద్వారా ఎకరాకు రూ. 6 వేలు వస్తే విత్తనాలకు ఇతర ఖర్చులకు ఉపయోగపడతాయి అన్న రైతు ఆశలకు నీళ్లు జల్లినట్లుందన్నారు. ప్రభుత్వం రైతులకు మేలు చేకూర్చకపోయినా పర్వాలేదు గానీ వారిని ఆశపెట్టి నిరాశకు మాత్రం గురి చెయ్యొద్దన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి రైతు భరోసాను వెంటనే వారి ఖాతాలో జమ చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## కార్యకర్త మృతి పార్టీకి తీరనిలోటు...



**మన సాక్షి గొంతుక,బచ్చన్నపేట మండలం** కాంగ్రెస్ పార్టీ కార్యకర్త కర్రే లక్ష్మయ్య మృతి చెందడం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు అని కాంగ్రెస్ పార్టీ జిల్లా యువ నాయకులు జిల్లా సందీప్, మండల నాయకులు కోడూరి మహాత్మ చారి, గుర్రపు బాలరాజు, మండల యూత్ అధ్యక్షుడు ఎద్దు హరీష్ లు అన్నారు. కాంగ్రెస్ కార్యకర్త కర్రే లక్ష్మయ్య మృతి చెందారని తెలిసినా వెంటనే వారి స్వగృహానికి వెళ్లి ఆ కుటుంబ సభ్యులను పరామర్శించి, మేమున్నామని మనోధైర్యాన్ని నింపి, పార్థివ దేహానికి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఏ కార్యక్రమం జరిగిన సమాచారం తెలుసుకొని మరి పాల్గొని పార్టీ జెండా మోసిన కార్యకర్త అని గుర్తు చేసుకున్నారు. ఇలాంటి కార్యకర్తను కోల్పోవడం పార్టీకి ఎంతో తీరని లోటు అని భావోద్యానికి గురయ్యారు. కాంగ్రెస్ పార్టీ నుండి ఆ కుటుంబానికి ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కర్రె నరేష్ , కొండా హరికృష్ణ ,జంగిటి సిద్ధులు ,కర్రె ప్రశాంత్,కనక విజయ్, అల్వాల ఉప్పలయ్య, రాగిశెట్టి కిషన్, నీల మల్లేష్,దాచేపల్లి రాజయ్య, అఖిల్ మాల,బల్లపు యాదగిరి.బొమ్మనే రాజయ్య,అవధూత శ్రీను,బండారి మల్లయ్య, కర్రే రవి మల్లేశం,తదితరులు పాల్గొన్నారు

## సీఎం కప్పు జ్యోతి ప్రజ్వాలను వెలిగించి, ర్యాలీని ప్రారంభించిన

# అంతర్గాం తహసీల్దార్ తూము రవీందర్ పటేల్



(రామగుండం పట్టణం) (మన సాక్షి గొంతుక) పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం మండల కేంద్రంలో సీఎం కప్పు కు స్వాగతం పలికి జ్యోతి ప్రజ్వలన చేయడం జరిగింది.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము ఆదేశానుసారము రాష్ట్రం లో సి.ఎం కప్ 2025 టార్చ్ ర్యాలి 2 వ ఎడిషన్ కార్యక్రమము పెద్దపల్లి జిల్లా రామగుండము నియోజక వర్గము హెడ్ క్వార్టార్లో రామగుండం శాషనసభ్యులు ప్రారంబించి అంతర్గాం మండలముకు పంపిచగా అంతర్గాం మండలములో అంతర్గాం తహసిల్దార్ తూము రవీందర్ పటేల్ అద్వర్యంలో ఇట్టి టార్చ్ ని వెలిగించి ర్యాలిని కొనసాగించారు.ఈ కార్యక్రమం టిటిఎస్ ప్రభుత్వ పాఠశాల నుండి ప్రారంబమై అంతర్గాం చౌరస్తా వరకు ర్యాలి నిర్వహించారు,. మొదటగా అంతర్గాం తహసిల్దార్ తూము రవీందర్ పటేల్ జ్యోతిని వెలిగించి ర్యలిని ప్రారంబించారు.ఈ సందర్భంగా అంతర్గం తహసిల్దార్ మాట్లాడుతూ 44 క్రిడాంశాలను గ్రామా స్థాయిలో , మండల స్థాయిలో , నియోజక వర్గ స్థాయిలో , జిల్లా స్థాయిలో తర్వాత ఫైనల్ గా రాష్ట్ర స్థాయిలో నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేయడం జరుగుతుందని తెలిపారు. అనంతరం అంతర్గాం చౌరస్తాలో ర్యాలి ముగించి పాలకుర్తి, ధర్మారం, జూలపల్లి, ఎలిగేడు మండలాలకు ఇట్టి టార్చ్ ర్యాలీని జిల్లా క్రిడాధికారి సురేష్ కు అప్పగించారు. అలాగే ఈ క్రీడ విభాగంలో ఏ అంశాలు ఉంటాయో తెలుపుతూ44 క్రీడాంశాల వివరములు:గ్రామ స్థాయి క్రీడలు17 -- 22 జనవరి 2026 (6 రోజులు) మండల / యు ఎల్ బి ఎస్ క్రీడల28 -- 31 జనవరి 2026 (4 రోజులు)అసెంబ్లీ స్థాయిక్రీడలు 3 -- 5 పిబ్రవరి 2026 (3 రోజులు)జిల్లా స్థాయి క్రీడలు9 -- 12 పిబ్రవరి 2026 (4 రోజులురాష్ట్ర స్థాయి క్రీడలు20 -- 23 పిబ్రవరి 2026 (4 రోజులు జరుగుతాయని తూము రవీందర్ పటేల్ తహసిల్దార్ తెలిపారు.ఈ కార్యక్రమంలో తూము అంతర్గాం తహసిల్దార్ రవీందర్ పటేల్, ఎంపీడీవో తిరుపతి ఎంపీఓ బైరవేణు మాధవ్, గిరిధవార్లు సంకేడ శ్రీమన్, గుంట రమేష్, అంతర్గాం సర్పంచ్ ఆంగోత్ రవి నాయక్, పాఠశాల ఉపాధ్యాయులు, పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ శోభ, వివిధ క్రీడ సంఘల అధ్యక్ష, కార్యదర్శులు, మండలంలోని అన్ని పాఠశాలల అధ్యాపకులు, విద్యార్థులు,యువకులు గరిమెళ్ళ సాయికుమార్, ప్రణీత్ గౌడ్, తాజా,మాజీ ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సేవకునిగా అభివృద్ధికి వారధిగా ఎల్లవేళలా ప్రజలకు అండగా ఉంటాను.......



(గోదావరిఖని పట్టణం) (మనసాక్షి గొంతుక )శనివారం రామగుండం నగర పాలక సంస్థ ఆద్వర్యంలో చేపట్టిన పలు అభివృద్ధి పనులను ప్రారంభించిన గౌరవ ఎమ్మెల్యే ఎం.ఎస్ రాజ్ ఠాగూర్ ఇందులో భాగంగా ఎయిట్ ఇంక్ లైన్ కాలనీ లో రూ 30.00 లక్షలతో డైలీ మార్కెట్ అభివృద్ధి పనులు , గోదావరి ఖని చౌరస్తా లో రూ 50.00 లక్షల అంచనా వ్యయంతో చేపట్టిన వీధుల పేర్ల సూచిక బోర్డులు ప్రారంభించారు. రామగుండంలో 108 అడుగుల 12కోట్లతో శ్రీ ధనుర్ బాణా రామాంజనేయ స్వామి విగ్రహం6 కోట్లతో గోదావరిఖని సమ్మక్క సరళమ్మ జాతర అభివృద్ధిరామగుండంలో రూ 20.00 కోట్ల వ్యయంతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు శంఖు స్థాపన చేశారు రెండు కోట్లతో రామగుండం లో 25 గుంటల్లో రెండు కోట్లతో మైనారిటీ కమ్యూనిటీ హాల్ రామగుండం నియోజవర్గం లో మైనారిటీ స్మశాన వాటిక డెవలప్మెంట్ కోసం నాలుగు కోట్ల 11 లక్షలు5ఇన్ క్లైన్ కబరస్తాన్ కాంపౌండ్ వాల్ మరియు ప్లాట్ఫార్మ్ కోసం 98 లక్షల గోదావరిఖని ఉర్దూ ఘర్ షాది ఖానా కోసం 50 లక్షలు సంధర్భంగా రామగుండం మజీద్ కార్నర్ వద్ద నిర్వహించిన భారీ బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ అక్కడ గడిపిన రోజులు , తన బాల్య స్మృతులను గుర్తు చేసుకున్నారు. హైదరాబాద్ లో ఉన్నప్పటికీ స్థానికులతో సంబంధాలు కొనసాగిస్తూ రాజకీయాలకు అతీతంగా సహాయం చేశానని అన్నారు. నాటి పాలకుల నిర్లక్ష్యానికి గురై ప్రాభవం కోల్పోతున్న ఈ ప్రాంతానికి పునర్ వైభవం తీసుకురావాలనే సంకల్పంతో పట్టు వదలకుండా పోరాటం చేసి ఎం ఎల్ ఎ గా ఎన్నికయ్యాయని అన్నారు. తనపై విశ్వాసంతో గెలిపించిన ప్రజలకు కృతజ్ఞతగా ఎం ఎల్ ఎ గా ఎన్నికైన నాటి నుండి రోజుకు 18 గంటలు పని చేస్తూ నగరాభివృద్ధి కి కృషి చేస్తున్నానని అన్నారు. . రామగుండం పట్టణం నుండి నలువైపులా లింగాపూర్ , అంతర్గాశీ , కుందనపల్లి , గోదావరి ఖని వైపు ప్రదాన రహదారులన్నీ వెడల్పు చేసి ఒక ముఖ్య కేంద్రంగా రూపు దిద్దుతున్నామని అన్నారు. ఉత్తర తెలంగాణలో పెద్ద నగరాలైన వరంగల్ , కరీం నగర్ వంటి పట్టణాలకు ధీటుగా రామగుండం నగరాన్ని తీర్చి దిద్దాలన్నదే తన ధ్యేయమని అన్నారు. రామగుండం నగరాన్ని విద్య , వైద్య , పారిశ్రామిక , పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయడానికి ముఖ్యమంత్రి , ఉప ముఖ్యమంత్రి , జిల్లా మంత్రివర్యుల సహకారంతో వేలాది కోట్ల రూపాయల విలువైన నిధులు , ప్రాజెక్ట్ లు మంజూరవుతున్నాయని అన్నారు.సింగరేణి , ఎన్ టి పి సి , ఆర్ ఎఫ్ సి ఎల్ తదితర పరిశ్రమల సి ఎస్ ఆర్ నిధులతో స్థానికంగా పలు అభివృద్ధి పనులు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. సుమారు 16 వేల కోట్ల అంచనా వ్యయంతో విద్యుత్ ప్రాజెక్ట్ లు మంజూరు చేయించడం జరిగిందని అన్నారు. తద్వారా రామగుండం నగరంలో ఉపాధి , ఉద్యోగావకాశాలు పెరుగుతాయని అన్నారు. సుమారు 150 కోట్లతో ప్రభుత్వ ఆసుపత్రి నిర్మిస్తున్నామని అన్నారు. గుండె పోటు వస్తే హైదరాబాద్ వంటి సుదూర ప్రాంతాలకు వెళ్లవల్సిన అవసరం లేకుండా క్యాత్ లాబ్ సదుపాయం రామగుండం లోనే అందుబాటులోకి తీసుకువస్తున్నామని అన్నారు.



**మన సాక్షి గొంతుక జుక్కల్ ఆర్ సి ప్రతినిధి జనవరి 17** కామారెడ్డి జిల్లా, జుక్కల్ మండలం, సావర్గావ్ గ్రామానికి చెందిన నాగవ్వ మారుతి దంపతుల తృతీయ కుమారుడు జైపాల్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గ్రూప్-- ఉద్యోగాన్ని సాధించి తన ప్రతిభను చాటుకున్నారు. ఇటీవల జరిగిన నియామక ప్రక్రియలో భాగంగా ఆయన నియామక పత్రాన్ని అధికారికంగా అందుకున్నారు.గ్రూప్-- విజయం సాధించడానికి ముందు జైపాల్ అనేక పోటీ పరీక్షల్లో పాల్గొని నిరంతరంగా శ్రమించారు. మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ శాఖలో జూనియర్ అకౌంట్స్ ఆఫీసర్ పోస్టుకు 1:2 నిష్పత్తిలో ఎంపికైనప్పటికీ, తుది దశలో అవకాశం కోల్పోయారు. అలాగే గ్రూప్- పరీక్షలో ప్రిలిమ్స్ అర్హత సాధించి మెయిన్స్ రాసినప్పటికీ, తుది ఫలితంలో విజయం సాధించలేకపోయారు. అయినప్పటికీ నిరుత్సాహానికి లోనుకాకుండా, గత ఆరు సంవత్సరాలుగా పట్టుదలతో కృషి చేస్తూ చివరకు గ్రూప్-- ఉద్యోగాన్ని సాధించారు.చిన్న వయసులోనే తండ్రిని కోల్పోయిన జైపాల్, కఠిన పరిస్థితుల్లో కుటుంబ బాధ్యతలను మోస్తూ విద్యాభ్యాసాన్ని కొనసాగించారు. తల్లి నాగవ్వ కూలి పనులు చేస్తూ కుటుంబాన్ని పోషిస్తూ తన విద్యకు అండగా నిలవడం తన జీవితంలో జైపాల్ తెలిపారు.విద్యాభ్యాస పరంగా జైపాల్ గ్రామీణ ప్రాంతంలోనే పదవ తరగతి పూర్తి చేసి, ప్రభుత్వ జూనియర్ కళాశాల బిచ్కుందలో ఇంటర్మీడియట్, ప్రభుత్వ డిగ్రీ కళాశాల బిచ్కుందలో డిగ్రీ పూర్తి చేశారు. అనంతరం ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాలలో ఎం.ఏ. ఇంగ్లీష్ పూర్తి చేసి, నేషనల్ ఎలిజిబిలిటీ టెస్ట్ (చీజు) అర్హతను సాధించారు. ప్రస్తుతం ఆయన ప్రభుత్వ డిగ్రీ కళాశాల బిచ్కుందలో ఆంగ్ల అతిథి అధ్యాపకునిగా సేవలందిస్తున్నారు.గ్రామీణ నేపథ్యం నుంచి వచ్చి, ఎన్నో ప్రతికూల పరిస్థితులను అధిగమించి ప్రభుత్వ ఉద్యోగాన్ని సాధించడం యువతకు ఆదర్శప్రాయమని పలువురు అభిప్రాయపడ్డారు. జైపాల్ విజయం పట్ల కుటుంబ సభ్యులు, స్నేహితులు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.ఈ నెల 16-01-2026 శుక్రవారం నాడు శిల్పా కళావేదికలో ముఖ్యమంత్రి నిర్వహించిన కార్యక్రమంలో జైపాల్ అధికారికంగా నియామక పత్రాన్ని స్వీకరించారు.




# చేగుంట లో ఘనంగా కప్ టార్చ్ ర్యాలీ

**చేగుంట మన సాక్షి గొంతుక ప్రతినిధి స్టాలిన్ నర్సింలు జనవరి 17** మెదక్ జిల్లా, చేగుంట మండలం, చేగుంట పట్టణ కేంద్రంలో ఈ రోజు ఘనంగా కప్ టార్చ్ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ ర్యాలీ చేగుంట లో ఘనంగా నిర్వహించారు. ఈ కప్ ర్యాలీ జ్యోతి ని చేగుంట సర్పంచ్ సంద్రుగు స్రవంతి సతీష్ వెలిగించి తహసీల్దార్ శివ ప్రసాద్, ఎంపీడీఓ చిన్నా రెడ్డి, ఎస్ ఐ చైతన్య కుమార్, విద్యాధికారి ని నీరజ ఆధ్వర్యంలో స్కూల్ విద్యార్థినీ విద్యార్థులతో కలిసి గవర్నమెంట్ స్కూల్ నుండి గాంధీ స్టాచ్యు వరకు, గాంధీ స్టాచ్యు నుండి ఎంపీడీవో ఆఫీస్ వరకు ఘనంగా ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ ముఖ్య ఉద్దేశం క్రీడా కార్యక్రమాలు ఉత్సవాలు లేదా సామాజిక కారణాల కోసం నిర్వహించబడుతుంది. ఇది ప్రౌఖ ప్రత్యేకతను పట్టుకొని ఒక నిర్దిష్ట మార్గంలో ర్యాలీ చేయడం జరుగుతుంది. ఇది గ్రామీణ స్థాయి క్రీడాకారులను ప్రోత్సహించడం లేదా ఉద్దేశించబడింది. కావున ఇది క్రీడాకారులకు ఉత్సాహపరుస్తూ ర్యాలీని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు యువజన నాయకులు అందరూ పాల్గొన్నారు.



# డివిజన్లో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమం

**(గోదావరిఖని పట్టణం) మన (సాక్షి గొంతుక )**రామగుండం నగరపాలక సంస్థ పరిధిలోని 21,22వ డివిజన్లో కమిషనర్ అరుణశ్రీ మేడం ఆదేశాల మేరకు 21,22 డివిజన్లో ప్రత్యేక పారిశుద్ధ్య పనులను నిర్వహించడం జరిగింది.. డిప్యూటీ కమిషనర్ నాయన వెంకటేశ్వర్లు పర్యవేక్షణలో భాగంగా వీర్లపల్లి లక్ష్మీపురం ఎలకలపల్లి గేటు చైతన్యపురి కాలనీ ఏరియాలలో చెత్తను తొలగించి ప్రధాన కాలువలోని పూడికను తీసి వేయడం మరియు రోడ్డుకు ఇరువైపులో ఉన్న ముళ్ల పొదలను చెట్లను తొలగించడం జరిగింది ..మరియు డివిజన్లోని ప్రజలకు చెత్తను బయట వేయకుండా స్వచ్ఛ ఆటోలో మరియు మున్సిపల్ వాహనంలో తడి పొడి చెత్తగా వేరు చేసి ఇవ్వాలని ప్రజలకు బహిరంగ ప్రదేశాలలో ప్రధాన కాలువలో చెత్తను వేసిన జరిమానా విధించడం జరుగుతుందని వివరించడం జరిగింది ఈ కార్యక్రమంలో స్వచ్ఛత టీం సభ్యులతోపాటు ఏరియా సానిటరీ ఇన్స్పెక్టర్ రంగు నాగభూషణం పర్యవేక్షకులు ఆడెపు శ్రీనివాస్ బండారి రవి సారయ్య సుగుణాకర్ ఉమామహేశ్వర్ యూసుఫ్ ఆర్పీలు సరోజన అనసూర్య రజిత స్నేహతో పాటు డివిజన్ ప్రభంజన్ రెడ్డి మరియుప్రజలు పాల్గొన్నారు